## నిర్మల్‌లో ముమ్మరంగా సిపిఐ ఇంటింటికీ ప్రచారం..




6 లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 02 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు చర్యలు

### చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల** : వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేసవి వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక శాఖ, అటవీ శాఖ, కార్మిక శాఖ, వ్యవసాయ శాఖ వివిధ శాఖల ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం సమీక్ష నిర్వహించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... ఈ వేసవి కాలంలో వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆశ కార్యకర్త నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే ముందస్తుగానే చేయించాలని ఆదేశించారు. మున్సిపల్, తహసీల్ కార్యాలయాలు, బస్టాండ్లు, జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఉపాధిహామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మూగ జీవాల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో నీటి తొట్ల నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలపై పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటి సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, వైద్యాధికారి రజిత, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీఆర్డీఓ గీత, మిషన్ భగీరథ అధికారులు అన్వర్, సుమలత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, కార్మిక శాఖ అధికారి నజీర్, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, పశు సంవర్ధక శాఖా అధికారి రవీందర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా రవాణాశాఖా అధికారి లక్ష్మణ్ కుమార్, పౌర సరఫరాల అధికారి బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం/పెద్దపలి:** గిరిజన విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం గిరిజన మినీ గురుకులంలో నిర్మించనున్న అదనపు తరగతుల పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్న సమయంలో మినీ గురుకులం పర్యటించినప్పుడు పిల్లలు పడుతున్న బాధలను గమనించి జిల్లా కలెక్టర్ సహకారంతో డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలకు బాగా చదువుకోవాలని లక్ష్యంతో అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ధర్మారం గిరిజన శాఖ మినీ గురుకులం విద్యార్థుల సంఖ్య పెంచాలని, ఈ గురుకులం ప్రస్తుతం ఐదవ తరగతి వరకు ఉందని, దీనిని అప్ గ్రేడ్ చేస్తూ 10వ తరగతి వరకు నడిపేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తే వెంటనే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు జారీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన పిల్లలకు మంచి భవిష్యత్తు ఉండాలని లక్ష్యంతో 200 కోట్లతో ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నారని మంత్రి తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన గురుకులాలు ఒకేచోట అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తామని, ఈ పనులు వారం రోజులలో ప్రారంభమవుతాయని అన్నారు.ధర్మారం మండలంలో ఐటీఐ మంజూరు చేసామని ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని అన్నారు. గతంలో వైయస్సార్ హయాంలో ధర్మారంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో తాను కీలకపాత్ర పోషించానని, ప్రస్తుతం ఎక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. సంక్షేమ శాఖ పరిధిలో వివిధ వర్గాలకు చెందిన గురుకులాలు రెహించల్ పాఠశాలలో అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు, డైట్ చార్జీలు కాస్మెటిక్ చార్జీలుగత ప్రభుత్వం నెలల తరబడి జీతాలు చెల్లించక పెండింగ్లో పెట్టేదని, ప్రస్తుతం డిప్యూటీ సీఎం సహకారంతో ప్రతినెలా 7 తేదీ లోపు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఏప్రిల్, మే నెలలో గురుకులాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అక్కడ అవసరమైన మరమత్తు పనులు పూర్తి చేసి విద్యార్థులకు రాబోయే విద్యా సంవత్సరం నాటికి మరింత మెరుగ్గా గురుకులాలను సిద్ధం చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో ధర్మారం గిరిజన మినీ గురుకులం రూపు రేఖలు మారిపోయాయని కలెక్టర్ తెలిపారు. మంత్రివర్యులు ఆదేశాల మేరకు డైనింగ్ హాల్ నిర్మాణం, పిల్లల కోసం డార్మటరీ లో పడకలు గతంలో ఏర్పాటు చేశామని అన్నారు. నేడు పీఎం జుగా ( ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్) యోజన కింద కోటీ 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి హాస్టల్ భవనం, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను చేపట్టామని అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న అన్ని మినీ గురుకులాల్లో ప్రభుత్వం పిల్లలు సరదాగా గడిపేందుకు ఆట వస్తువులు, పిల్లలకు సైకిల్స్ పంపిణీ చేస్తుందని అన్నారు. మినీ గురుకులంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చర్యల వల్ల ఇక్కడ పనిచేసే స్టాఫ్, ఉపాధ్యాయులపై మరింత బాధ్యత రావాలని, ఇక్కడ చదివే పిల్లలందరికీ నాణ్యమైన అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మిగిలిన జిల్లాలతో పోలిస్తే పనులు పెద్దపల్లి జిల్లాలోనే ముందుగా ప్రారంభమవుతున్నాయని, వీటిని నాణ్యతతో త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ధర్మారం లోని ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర:**చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడపల్లి స్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అర్కుటి భూదమ్మ, ఆదుర్తి కళ్యాణి ఎల్లయ్య, ఆదుర్తి కళ కిషన్, కునుకుంట్ల మైహిత రాజశేఖర్ గృహ ప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గంలో రెండేళ్లలలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. కురిక్యాల గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని 208 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 94 మంది లబ్దిదారులు సొంత ఇంటిని నిర్మించుకుని గృహ ప్రవేశం చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆర్వో అంబటి రజిత, ఎంపిడివో దమ్మని రాము, స్థానిక సర్పంచ్ కడారి హారిక కనకయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి, బీర్ల ఆనందం, చిందం ఆంజనేయులు, మేర్గ కొండయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక వినోద్, అర్కుటి లింగయ్య, రాగుల సుధాకర్, మేర్గ శ్రీనివాస్, మంత్రి మహేందర్ తదితరులున్నారు.

# 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ పూర్తి: కలెక్టర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి:**జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం జనగణన 2027 పై సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ జనగణన 2027 రెండు దశలలో జరుగుతుందని, ప్రస్తుత సంవత్సరం హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుంచి ప్రారంభం అవుతుందని, ప్రతి ఇంటికి సంబంధించి 35 ప్రశ్నల వివరాలు నెల రోజుల వ్యవధిలో సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 2027 లో హౌస్ లిస్టింగ్ ప్రకారం జనాభా వివరాల సేకరణ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి 300 ఇండ్లు/800 జనాభా ఒక బ్లాక్ గా (హెచ్.ఎల్.బి) నిర్దేశించి జనాభా లెక్కల చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫీల్డ్ సర్వే సమయంలో మనం వేసుకునే అంచనా కంటే ఎక్కువ ఇండ్లు ఉండే అవకాశం ఉన్నందున 15 శాతం అధికంగా ఎన్యుమరేటర్లు నియామకం చేపట్టాలని అన్నారు.పట్టణ ప్రాంతాలలో హెచ్.ఎల్.బీ లు మరింత పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు చేయనున్న హెచ్.ఎల్.బీ. పేపర్ మీద రిపోర్ట్ సిద్ధం చేసుకొని ఆన్ లైన్ నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్.ఎల్.బీ ప్ర క్రియ ఎంత పకడ్బందీగా చేసుకోగలిగితే రాబోయే 1.5 సం వత్సరాల కాలం పాటు జనాభా లెక్కల కార్యక్రమం అంత ప్రశాంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. హెచ్.ఎల్.బీ విభజన రాబోయే 10 రోజులలో తహసీల్దారులు స్థానిక పంచాయతీ కార్యదర్శి మున్సిపల్ కమిషనర్ల సహకారంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 200 నుంచి 300 ఇండ్లు ఉన్న చిన్న చిన్న గ్రామ పంచాయతీలు, వార్డుల హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 15 లోపు తుది హెచ్.ఎల్.బీ నిర్ధారణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. జనగణన 2027 కార్యక్రమం చాలా ముఖ్యమైన అంశమని, దీనిని ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. హౌస్ లిస్టింగ్ నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 1400 ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అంచనా వేశామని, ప్రతి గ్రామం మున్సిపాలిటీ పరిధిలో ఎంతమంది ఎన్యుమరేటర్ అవసరం ఉన్నారో వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ లు బి. గంగయ్య, సురేష్ ,ఎంపీడీవోలు,తహసిల్దారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఆర్థిక సంవత్సరం పూజా కార్యక్రమాలు నిర్వహించిన జిఎంలు

**ప్రజాపక్షం/రామగిరి:**2026–27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఏప్రిల్ 1 బుధవారం జి.యం. కార్యాలయం లోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంస్థ లాభాల బాటలో పయనించాలని, ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు బండి సత్య నారాయణ, బి.వి. సత్య నారాయణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, విభాగాధిపతులు రాజారెడ్డి, బి.టి. మురళీ కృష్ణ, ఐలయ్య, సుదర్శనం, ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి: ఎస్ఐ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద సాయంత్రం వేళలో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సరైన వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూద్విచక్ర వాహనాల పై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు. వాహన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధికి కాంగ్రెస్ నాయకుల సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సెగ్గం రాజేష్ ను ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామంలోని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం నివాసంలో వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్, తో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సమష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**ప్రజాపక్షం/రామగిరి :**2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం3 ఏరియా ఓ.సి.పి2 ఉపరితల గని నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని సాధించినందుకు గాను బుధవారం ఓ.సి.పి2 ఉపరితల గని లో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025–26 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం ఓ.సి.పి2 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 29.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సమిష్టి కృషితో సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు.అలాగే 29.34 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసి రికార్డు సాధించినందుకు అభినందించారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, యంత్రాలకు చిన్న, చిన్న మరమ్మతులు ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసి అందుబాటులో ఉండేవిధంగా చూడాలనికోరారు.కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఇన్చార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వి.సునీల్ ప్రసాద్, పిట్ సెక్రటరీలు సురేష్, మనోహర్,ఇతర అధికారులు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేయడమే లక్ష్యం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** యువజన కాంగ్రెస్‌ను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం బొంకూరి అవినాష్‌తోపాటు యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి అసెంబ్లీ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి త్వరలోనే గ్రామ, మండల, అసెంబ్లీ కమిటీలను వేయనున్నట్లు తెలిపారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును కోరినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచేందుకు మత్తు వదలండి మైదానంలోకి రండి అనే నినాదంతో ఈనెల 15న పెద్దపల్లి ప్రభుత్వ కళాశాల మైదానంలో అసెంబ్లీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వ




హిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్, కార్యదర్శులు అభినయ్ గౌడ్, కొడపత్రి మధుకర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు, సిరిసెటి రాహుల్, ఒర్రె అజయ్ యాదవ్, దేవేందర్ రెడ్డి, నాయకులు అరగొండ రాజ్ కుమార్, వెలిశాల రాకేష్, రాకేష్ యాదవ్, గుర్రాల వాసు, స్వామి రాజ్ యాదవ్, అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-త్రీ, జి.ఎం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 65.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 49.40 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 400.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను 67 శాతం అనగా 266.30 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీయడం జరిగిందన్నారు. అలాగే 2025 26 ఆర్థిక సంవత్సరంలో 65.38 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. మార్చి నెలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 6.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.81 లక్షల టన్నులు అనగా 78 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 37.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 31.18 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 84 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ మార్చి నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.33 లక్షల టన్నులు అనగా 42 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 3.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.48 లక్షల టన్నులు అనగా 116 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం, అలాగే మార్చి నెల కంపెనీ షావెల్స్ కు నిర్దేశించిన 13.00 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 14.48 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 111 శాతం లో నిలవడం జరిగిందన్నారు.గనుల వారిగా ఓ.సి.పి1 కు 5.50 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 6.23 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 113 శాతం నిలిచిందని, ఓసిపి2 కు 7.50 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 8.25 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 110 శాతం లో నిలవడం జరిగిందన్నారు.ఇందుకు కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని, ఉపరితల గనులలో వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తు చ తప్పక పాటించాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి సుజాతయుగేందర్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి అవ్వడంతో బుధవారం వారి గృహ ప్రవేశంలో కార్యక్రమానికి లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం,ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,జిల్లా ఎస్యూటివ్ సభ్యులు తాళ్లపల్లి కుమారు,ఉపసర్పంచ్ దొంతల రాకేష్, మాజీ సర్పంచ్ మెడగొని సతీష్, కాంగ్రెస్ నాయకులు పర్లాపల్లి సంపత్,లక్కం ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప అలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయం లో ఉదయం నుండి భక్తులు 18,51,108 వారి నచ్చినట్లు ప్రదక్షిణ లు చేశారు. అనంతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికిప్రత్యేక పుజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మటి ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బండారి మారుతి, అయ్యప్ప గురు స్వాములు, చింత లవ కుమార్,భాషెట్టి హరీష్, బడుగుల రాజు,అయ్యప్ప స్వామి దీక్ష పరులు,భక్తులు మహిళలు ,పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ నూతన డిఇఒ బాధ్యతలు స్వీకారం

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన డీఈఓగా భాస్కర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పోలీస్ నిఘా...

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**మండలంలో రాజన్న సిరిసిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలను, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అలసత్వం ప్రదర్శించవద్దని, దర్యాప్తులో వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. రౌడీ షీటర్లపై నిఘా తీవ్రతరం చేయాలన్నారు.

**అక్రమ ఇసుక రవాణాకు చెక్**

అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టాలని మండల అధికారులను రాజన్న సిరిసిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశించారు. ఇసుక తవ్వకం, రవాణా అనుమతుల రికార్డుల నిర్వహణపై ఆరాతీశారు. అక్రమంగా ఇసుక డంప్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించాలన్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై ట్రాఫిక్ పోలీసుల కొరడా

ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:నగరంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. కరీంనగర్ సిపి గౌష్ ఆలం ఆదేశాల మేరకు బుధవారం నగర వ్యాప్తంగా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ పర్యవేక్షణలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్‌లో సరైన నెంబర్ ప్లేట్లు లేని, నెంబర్లు సరిగ్గా కనిపించని, నెంబర్ ప్లేట్లను ట్యాంపరింగ్ చేసిన 70 ద్విచక్రవాహనాలను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. పట్టుబడిన వాహనాలకు నిబంధనల ప్రకారం వెంటనే నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేయించి సంబంధిత వాహనదారులపై భారీ జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ కొందరు ఉద్దేశపూర్వకంగానే నేరాలకు పాల్పడాలనే ఆలోచనలతో చలానాల నుంచి తప్పించుకోవడానికి నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, ప్రతి వాహనానికి స్పష్టంగా కనిపించే నెంబర్ ప్లేట్ ఉండడం తప్పనిసరి, నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాఠశాల ప్రహరీ గోడ పనులు ప్రారంభం

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించిన ప్రహరీ గోడ నిర్మాణ పనులను బుధవారం గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి ప్రారంభించారు.ఉప సర్పంచ్ చిలుక రామన్న,పంచాయతీ సభ్యు లు బాలె గురువయ్య,గొల్ల అంజన్న,బి య్యాల వినోద్,ముక్కెర ప్రశాంత్, అప్పని లక్ష్మణ్, పాఠశాల యాజమాన్య కమి టీ,గ్రామపెద్దలు తనుగుల తిరుపతి, ముక్కె ర కుమార్,అ ంజన్న,అ ంజి,సురేష్ ,శీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.2.5 లక్షల ఎల్‌ఓసి

ప్రజాపక్షం/మెట్‌పల్లి:మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సహకారంతో, అనారోగ్యంతో బాధపడుతున్న వెల్లుల్లకు చెందిన తొగిటి నాగరాజు గారి సతీమణికి రూ.2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ఎల్‌ఓసిఅందజేశారు.

## ఆటో కార్మికుడికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/ధర్మపురి : తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఆటో కార్మికుడి కంటి ఆపరేషన్ నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సహాయంగా అందించారు.మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ ఎస్.సంతోష్,ఏఎంసి వైస్ చైర్మన్ ఎస్.నర్సింహులు, డైరెక్టర్ ఎండీ. రఫియోద్దీన్,జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు ఎండీ. షబ్బీర్,నాయకులు ఎస్.నరేందర్,బి. పోచయ్య,ఎం.రమేష్ పాల్గొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం /పెగడపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఉద్దేశించినహెచ్ పి వి (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్‌పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. పెగడపల్లి సర్పంచ్‌ఓరుగుల అరుణ శ్రీనివాస్‌మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌బుర్ర రాములు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఈ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు 14 నుండి 15 సంవత్సరాల లోపు బాలికలందరూ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారిడాక్టర్ డి నరేష్‌మాట్లాడుతూ క్యాన్సర్ నివారణలో ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు మొకినపెల్లి గోపాల్, రమేష్ నాయక్, మ్యాకల అంజమ్మ మల్లయ్య, మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్, అజ్మీర అంజి నాయక్, కాంగ్రెస్ నాయకులు ఐలేని వంశీధర్ రావు, కదారి తిరుపతి, రవి నాయక్, మూల రామ్ రెడ్డి, తడగొండ కొమురెల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది జయశీల, జాల శ్రీకాంత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల జయంతి ఉత్సవాలను బ్రహ్మాండంగా జరుపుకుందాం

### దళితుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం: కలెక్టర్ చిత్రా మిశ్రా




ప్రజాపక్షం/కరీంనగర్:ఏప్రిల్ 5వ తేదీన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మును పెన్నడూ జరగని విధంగా కరీంనగర్లో అత్యంత వైభవంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా కృషి చేద్దామన్నారు. ఈ వేడుకలు విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల నిర్వహణపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్‌తో పాటు పలువురు అధికారులు దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మునుపెన్నడూ జరగని విధంగా ఈసారి మహనీయుల జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాల వద్ద అధికారులు అన్ని రకాల సదుపాయాలు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ఉంటూ రోల్ మోడల్ గా నిలిచేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభల్లో మహనీయుల జయంతి ఉత్సవాల విజయవంతం కోసం ప్రజలకు వివరించాలన్నారు. ఉత్సవాలకు హాజరయ్యే వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఇబ్బంది లేకుండా మహనీయులను ఘనంగా గౌరవించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకునే మంచి అవకాశం వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలు కుల సంఘాల ప్రతినిధులు అందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో మహనీయుల జీవిత చరిత్రపై క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా వారి జీవిత చరిత్ర పై వీడియోలు ప్రదర్శిస్తామన్నారు. గ్రామాలు పట్టణాల్లో మహనీయుల విగ్రహాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపడతామన్నారు. దళితుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కె మహేశ్వర్ రమేష్ బాబు కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ వై తిరుపతిరావు అధికారులు దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వాన్నం

ప్రజాపక్షం /మల్లాపూర్ : అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అనేక విధాలుగా హరిగోశ పెడుతుందని,రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా మారిందని జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని భారతమాత కూడలి వద్ద మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని నిరసిస్తూ రైతులతో కలిసి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రోడ్డుపై తీసుకువచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, పంట చేతికొచ్చి నెలలు గడుస్తున్న కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. రైతులపై ఒక వైపు ప్రకృతి కన్నెర్ర చేస్తే ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం సైతం పట్టించుకోకపోవడంలేదని, సమస్యకు పరిష్కారం చూపాల్సిన అసెంబ్లీ సమావేశాలను వాయిదా వేస్తూ మంత్రులు ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు నిర్వహించడం సిగ్గుచేటు అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో రైతులు కోరుకున్నచోట అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, కానీ ఈ ప్రభుత్వంలో రైతులను రోడ్డు పాలు చేసి మోసం చేసిన ఘనత ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని ఎద్దేవా చేశారు. రెండున్నర సంవత్సర కాలంలో కెసిఆర్ తిట్టడమే తప్ప రేవంత్ రెడ్డికి అభివృద్ధి పట్ల, రాష్ట్ర రైతంగం పట్ల చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోకుండా, ఆటల పోటీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏమొందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సర్పంచ్ తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నరసయ్య, వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్ టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు మ్యాకల సతీష్, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య ఆదిరెడ్డి, వివిధ గ్రామాల బి.ఆర్.ఎస్ నాయకులు, రైతులు,తదితరులు ఉన్నారు.

## సోలార్ ప్లాంటేషన్ స్థల పరిశీలన

ప్రజాపక్షం/సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామ శివారులోని 184 సర్వే నెంబర్ భూమిలో సోలార్ ప్లాంటేషన్ కొరకు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయుటకు స్థలమును బుధవారం డిఆర్‌డిఓ రఘువరన్ పరిశీలించారు. వారి వెంట తహశీల్దార్ వహీదుద్దీన్, సర్పంచులు కొలపాక రాధరాజు, ధర్మానాయక్ తండా సర్పంచ్ భూక్య సంతోష్, ఎపిఎం చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, జీపీవో శంకరయ్య, సిసిలు రమేష్ నాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఉన్న మున్సిపల్ వాటర్ ట్యాంక్ ప్రాంతాన్ని చైర్ పర్సన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెడిపోయి ఉన్న వాహనాలకు తక్షణమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కౌన్సిలర్లు కోరె జయగంగమల్లు, జుంబర్తి గంగలక్ష్మి రాజ్ కుమార్, బదుగు పద్మ రాజేందర్, బొల్లారపు స్వప్న గిరిధర్, చిటి లక్ష్మి నారాయణ, పిట్ట ధర్మరాజు తదితరులు ఉన్నారు.

## మెట్‌పల్లిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభం

ప్రజాపక్షం/మెట్‌పల్లి : యూపీహెచ్‌సి సాయిరాం కాలనీలో హెచ్‌పివివ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్ పందిరి రమేష్ అజయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ ఉపయోగకరమని చైర్మన్ తెలిపారు.

## అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించిన మాజీ మంత్రి

ప్రజాపక్షం/సారంగాపూర్:జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం అర్పపల్లి, పెంబట్ల గ్రామంలో అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న, నువ్వుల పంటలను, లక్ష్మి దేవి పల్లెలో రవినాయక్ యొక్క బీర కాయ తోటను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. మొక్కజొన్న పంట కానీ నువ్వులు, కూరగాయల పంటలు కానీ, మామిడి తోట కూడా మొత్తం రాలిపోయిందని అన్నారు. పంటల భీమా పథకం అమలు చేయబడి ఉన్నా కానీ కొంత రైతులకు ఊరట కలుగుతుండే పంటల భీమ పథకం గురించి ఎప్పుడు చెప్తుంటామని అన్నారు. పంటల భీమా పథకం అమలు ఉండి ఉంటే మనకు కనీసం ఇన్సురెన్స్ కంపెనీ ద్వారా అయినా పరిహారం అందుతుండే అని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కూడా ఆరంభించి తక్షణమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్ర రామచంద్రా రెడ్డి, ఆకుల రాజారెడ్డి, తేలు ఆశన్న, బాదినేని లక్ష్మి నారాయణ, ముద్దం చిరంజీవి, పంగా కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత

ప్రజాపక్షం/కొత్తపల్లి:కరీంనగర్ రూరల్ పరిధిలో బుధవారం పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండలంలోని చేగుర్తి గ్రామానికి చెందిన భూతం వెంకటేష్, సుల్తానాబాద్ మండలం గట్టెపల్లికి చెందిన కల్లూరి శ్రీనివాస్ తన యజమానికి కాజా తాజొద్దీన్ ఆదేశాల మేరకు మానేరు వాగు నుంచి ఇసుకను దొంగిలించి అక్రమంగా రవాణా చేస్తుండగాబొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ పట్టుకున్నారు. ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించినట్లు సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. నిందితులను తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి అక్రమ ఇసుక రవాణా చేయకుండా ఎటువంటి చట్ట వ్యతిరేక పనులు చేయకుండా లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేశారు. మరల అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని, ట్రాక్టర్లను వేలం వేసేందుకు ఎంఆర్‌వో, కోర్టుకు అప్పజెప్పుతామని హెచ్చరించారు. గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన దాడి శ్రీనివాస్, దాడి శంకరయ్య, దాడి మల్లయ్య అనే వ్యక్తులు భూవివాదంలో తరచూ తగాదా పడుతుండగా శాంతిభద్రతల నేపధ్యంలో వారికి ఎంఆర్‌వో ముందు హాజరుపరిచి లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

## ఆర్పీలు అవినీతికి పాల్పడితే సహించేది లేదు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అర్పిలతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ టు డోర్ చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. ఆర్పిలు సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం బాధ్యత అని వారు అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కానీ, ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** పేదల సొంతింటి కలలను ప్రజా ప్రభుత్వం నిజం చేస్తుందని ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలోని కడమండ తిరుపతి వనజ దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం నిర్వహించగా ఏఎంసి చైర్మన్ భీమ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేదలకు పార్టీలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని అందులో భాగంగానే గతంలోనైనా, ఇప్పుడైనా ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల సొంతింటి కలలను నిజం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమ సుజాత, గ్రామ ఉప సర్పంచ్ ముత్యాల స్వామి, మాజీ ఉప సర్పంచ్ బేరా కిషోర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణ పరిధిలోని గణేష్ నగర్ సంజీవ హనుమాన్ దేవాలయంలో రానున్న హనుమాన్ జయంతి పురస్కరించుకొని దేవాలయానికి వచ్చివెళ్లే భక్తులకు వేసవి కాలం దృశ్య ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలని బుధవారం ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పరిశీలించారు హనుమాన్ భక్తులకు ఎలాంటి అవసరాలు కలవకుండా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు అలాగే జమ్మికుంట పట్టణనికి వచ్చివెల్లే ప్రజలకు కనువింపు కలిపించే విధంగా ఉన్నటువంటి స్థానిక గాంధీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మొక్కలకు సరైన సమయంలో నీరు అందించి మొక్కలను పరిరక్షించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోనగంటి రాము, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా హనుమాన్ పల్లకి సేవ**

వీర హనుమాన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలో హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామున స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు జరిపించి స్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకి సేవలో గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టగా మహిళలు పెద్ద ఎత్తున మంగళహారధులతో స్వామివారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## గడ్డి మందు లేని రాష్ట్రమే తమ లక్ష్యం: డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:**రాష్ట్రంలో అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ గడ్డి మందును నిషేధిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ప్రముఖ వైద్యుడు,వన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయం వేలాది మంది రైతుల ప్రాణాలను కాపాడడంలో కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. పారాక్వాట్ విషానికి సరైన విరుగుడు లేకపోవడం వల్ల ఎంతో మంది అమాయక రైతులు ప్రాణాలు కోల్పోయారని, ఈ నిషేధంతో అటువంటి విషాదాలకు ఇకపై తావుండదన్నారు. పారాక్వాట్ దుష్ప్రచారాలపై తాము చేస్తున్న పోరాటాన్ని గుర్తించి శాసన సభ వేదికగా తీర్మాణం పంపిస్తామని ప్రకటించడం సంతోషదాయకమన్నారు. అందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పారాక్వాట్ అమ్మకాలను పూర్తిగా నిలిపివేసి ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఆర్ఏసిపి డాక్టర్ ప్రతాప్, డాక్టర్ గోవింద్ యాదవ్, గాయకుడు శంకర్ తదితరులున్నారు.

## ఏప్రిల్ 2న నగరవ్యాప్తంగా డివిజన్ సభలు




**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న నగరవ్యాప్తంగా వార్డు (డివిజన్) సభలను విజయవంతంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో బుధవారం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, సానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డు సభ నిర్వహణకు చేపట్టాల్సిన ప్రణాళిక, చేయాల్సిన ఏర్పాట్లు, జనసమీకరణ, ముఖ్య అతిధుల ఆహ్వానం తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. వార్డు సభల నిర్వహణపై పలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వార్డు సభల నిర్వహణకు నగర పాలక సంస్థ నుంచి ఇంచార్జి అధికారులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్పోరేటర్ల సహకారం, సమన్వయంతో వార్డు సభలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట టెంట్లు, చైర్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉదయం 10 గంటలకు వార్డు సభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డు సభల అజెండాను ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకుని ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చించాలన్నారు. ఆస్తి పన్నులు, నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్ తదితర వివరాలను సభలో వివరించాలన్నారు. వార్డు సభలో ప్రజల నుంచి ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్ల వారీగా ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ఖాదర్ మొహియొద్దీన్, వేణు మాధవ్, ఎంహెచ్‌వో, డీఈలు, ఏఈలు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సానిటేషన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అనాథలను వృద్ధాశ్రమంలో చేర్పించిన కరీంనగర్ పోలీస్‌లు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**ఉమ్మడి జిల్లాకు చెందిన జగిత్యాల మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన శ్రీరామ్ అంజయ్య (75), పెద్దపల్లి జిల్లాకు చెందిన మంతిని నివాసుడు బూర్గు రాజయ్య(80), కరీంనగర్ దేశరాజుపల్లికి చెందిన ఆవుదుర్తి సతీష్(45)లను కరీంనగర్ రూరల్ పోలీసులు వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ఆయా గ్రామాల్లో అనాథలుగా తిండి లేక ఇబ్బంది పడుతూ ఆరోగ్యం క్షీణించిందని గ్రామస్తులు కరీంనగర్ రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించారు.వారికి కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు నరేష్, లక్ష్మారెడ్డిలు కరీంనగర్‌లో వైద్యం అందించి మందులు, పండ్లు కొనుగోలు చేసి అందించారు. జిల్లా రెడ్ క్రాస్ సెక్రటరీ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి పాల్గొని అనాథలను ప్రోత్సహించినందుకు అభినందనలు తెలియజేశారు.

## ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల విద్యా విహారం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :**తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 4, 5వ తరగతి విద్యార్థుల పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయురాలు వాణి, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు యోగ, కరాటే, గ్రంథాలయం, సైన్స్,కంప్యూటర్ ల్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులసాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ను హెచ్ఎం రాజన్న ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారం పంపిణీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లోని అంగన్వాడి కేంద్రం 2 లో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లల తల్లులకు కోడి గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు, పిల్లలకు బరువు, ఎత్తులు, చుట్టూ జబ్బ కొలత తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుప్పాల లక్ష్మీ మహేష్, ఉప సర్పంచ్ మహేష్, ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాపల్లి రవళి,anm రాజమణి,అంగన్వాడీ టీచర్ సుందరగిరి గంగామణి, ఆశ వర్కర్స్ వడ్డేపల్లి రజిత, బక్కూరి జ్యోతి, crp చామంతి, ఆయమ్మ గుండుశ్యామల, గర్భిణీలు, బాలింతలు,పిల్లల,తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ. 9,11,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టితోనే సీఎంఆర్ఎఫ్ వంటి పథకాలు విజయవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్దం గోపి ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేమూరీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు రేబ్బాటి రాజేందర్, జాజాల జగన్ రావు, ఏలేటి చిన్నారెడ్డి, పడాల రాజేందర్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణ పరిసర గ్రామాలకు వచ్చేటటువంటి 9R15 కెనాల్ ప్రతి సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరం ముందే కెనాల్ బంధుచేయండం వల్ల 100ల ఎకరాల్లో పంటలు నీరు లేక ఎండిపోతున్నాయి బుధవారం సమాచారం అందుకున్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ పంటలను పరిశీలించి స్థానిక డిఈ, ఈఈ తో ఫోన్ మాట్లాడి కనీసం ఏప్రిల్ 10 వరకు కెనాల్ నీళ్ళు వచ్చేలా సహకరించాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కెనాల్ నీళ్ళు వచ్చేలా చూస్తాను తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్, దయ్యాల శ్రీనివాస్, కొమ్ము అశోక్, కొమ్ము నరేష్, మహేష్, ఓదెలు, సుధాకర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి

### బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**మున్సిపల్ బడ్జెట్ సమావేశం చూసిన తర్వాత కేంద్ర మంత్రి బండి సంజయ్ నగర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమకు మేయర్ పది ఇస్తే కేంద్రం నుంచి సంవత్సరానికి రూ.200 కోట్లు నిధులు తెస్తానని, నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన బండి సంజయ్ బడ్జెట్‌లో కేంద్రం నుంచి వచ్చే నిధులను ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ప్రత్యేక అధికారుల పాలనలో రూపొందించిన బడ్జెట్‌ను కాపీ పేస్ట్ చేసి పెట్టారన్నారు. బడ్జెట్‌లో నిధులను ఎలా సమీకరిస్తారో పేర్కొనలేదన్నారు. పండుగలకు పెట్టే ఖర్చులను తగ్గించిన బిజెపి పాలకవర్గం అవసరం లేకున్నా నియమించిన ఉద్యోగులు, వారు వాడుతున్న వాహనాల వృధా ఖర్చులు తగ్గించాలన్నారు. 18 వేల ఇండ్లపై పెంచిన ప్రాపర్టీ ట్యాక్స్ తగ్గించాలన్నారు. ప్రజలపై పన్నుల భారం వేయొద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ పార్టీ కార్పోరేటర్లు కుక్కలు, కోతుల బెడద గురించి నిరసన తెలపడం శోచనీయమన్నారు. అక్రమ కట్టడాల పేతో నోటీసులిచ్చి కాంగ్రెస్, బిజెపి కమీషన్ల కోసం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. డంప్‌యార్డు తరలించడం, నగర అభివృద్ధి తనతో సాధ్యం కాదని బండి సంజయ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఆదాయానికి అనేక మార్గాలున్నా ఇంటి పన్ను పెంచి వసూళ్లు చేయడం దారుణమన్నారు. మాజీ కార్పోరేటర్ కచ్చు రవి, నాయకులు బండ శ్రీకాంత్, రాజకుమార్, గడ్డం ప్రశాంత్ రెడ్డి, షౌకత్, వాజిద్, గంగాధర చందు, ఆరె రవి గౌడ్, చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, మంతెన కిరణ్, గూడెల్లి రాజ్ కుమార్, నారదాసు వసంతరావు, సత్తినేని శ్రీనివాస్, విద్యాసాగర్, నవీన్, రేణుక తదితరులున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని చింత కుంట, గాంధీనగర్‌లోగల నివాసం ఉంటున్న రాచకొండ ప్రశాంత్, భార్య అశ్విని శ్రీధర్‌లకు సీఎం సహాయనిధి చెక్కును కొత్తపల్లి మండలం మాజీ ఎంపిపి భూక్యా తిరుపతి నాయక్‌తో కలిసి కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ అందజేశారు. అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం చేయించు కుని ఆర్థికంగా ఇబ్బందుల పాలైన వారికి ప్రభుత్వపరంగా కొంత ఆర్థిక సహాయాన్ని అందించడానికి సీఎం సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారని, ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా నష్టపోకుండా ఉండడానికి ఈపథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అందుకు కృషి చేసిన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మినీ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/రాయికల్ :** మండలంలోని ఒడ్డే లింగాపూర్ గ్రామం మినీ గురుకుల పాఠశాలలో బుధవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాలకు అన్ని వసతులు అందిస్తుందని అదేవిధంగా ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధతో బోధన చేస్తున్నారని అన్నారు. గురుకుల పరీక్షలు రాసిన 11మందికి మొత్తం సీట్లు మొదటి పేస్ లో రావడం చాలా సంతోషమని అన్నారు.అనంతరం పిల్లలు ఆదివాసి, గోండి, బంజారా జానపద సంప్రదాయ డాన్స్ తో అలరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ తిరుపతి,ఉప సర్పంచ్ లు శంకర్ నాయక్, సూర్య హౌసింగ్ ఏ ఈ దిలీప్ వివిధ గ్రామాల సెక్రటరీలు సాయి కృష్ణ రాకేష్ వినోద్, నాయకులు ధరణిధర్ రావు , నాగుల మహేష్,లింగారెడ్డి ,రచయిత గాయకుడు గంగాధర్ నాయక్ ,పిల్లల తల్లితండ్రులు,తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# నల్లగుట్టలో నూతన రేషన్ స్టాక్ పాయింట్ ప్రారంభించిన మంత్రి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గొల్లపల్లి మండల కేంద్రంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా రేషన్ షాప్ లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల సౌకర్యం కోసం ఎన్నికల హామీ మేరకు ఏర్పాటుచేసిన నూతన రేషన్ స్టాక్ పాయింట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నల్లగుట్టలో నూతన రేషన్ షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి అన్నారు. త్వరలోనే బయోమెట్రిక్ ద్వారా పూర్తి స్థాయి రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలు సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గొల్లపల్లిలో యువత కోసం నూతన స్టేడియం నిర్మాణం చేస్తామని, స్మశాన వాటిక రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.అనంతరం ప్రజా సంబరాల మధ్య మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని ప్రజాభివృద్ధి నా ధ్యేయమని ప్రజా సంబరాల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం నా జీవితంలో మరిచిపోలేని రోజని ఈ కార్యక్రమానికి సహకరించిన సర్పంచ్ ,ఉప సర్పంచ్, పాలకవర్గం ను అభినందించారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ ,తహసిల్దార్ అబ్దుల్ మజీద్ , ఆర్ ఐ జీవన్ ,సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి , ఉప సర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి , ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ ,పురపాటి రాజిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ప్రజాపక్షం/జగిత్యాల :** రానున్న యాసంగికి సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరి ధాన్యం కొనుగోళ్లపై రా , బాయిల్డ్ రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. రబీ సీజన్‌లో 4,83,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉందని, దీని కోసం అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఐకెపి ఆధ్వర్యంలో 136, పిఏసిఎస్‌ల ద్వారా 287, మెప్మా ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైస్ మిల్లర్లు ధాన్యం నిలువల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లను జరిపేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల కోసం ఏర్పాటు చేయనున్న కేంద్రాల వద్ద ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లత తదితరులు ఉన్నారు.అలాగే జగిత్యాల జిల్లాలో వృద్ధుల సంక్షేమ పథకాలఅమలును సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ తనిఖీ చేశారు.

## మైసూర్ జాతీయ సమైక్యత శిబిరంలో జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన కళాశాల అసోసియేట్ డీన్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** కర్ణాటకలోని మైసూర్ వేదికగా మార్చి 23 నుండి 29 వరకు జరిగిన జాతీయ సమైక్యత శిబిరం (ఎన్.ఐ.సి) 2026 లో జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి కళాశాల పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టారు. ఈ శిబిరంలో ఆరు రాష్ట్రాల నుండి మొత్తం155 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొనగా కళాశాల నుండి పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచారు.పోస్టర్ మేకింగ్ ఈ పోటీలో నాల్గవ సంవత్సరం విద్యార్థిని దివ్యాన్షి మొహంతి ప్రథమ బహుమతి (గోల్డ్ మెడల్) సాధించింది. గ్రూప్ డాన్స్ సాంస్కృతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన గ్రూప్ డాన్స్‌లో మూడవ సంవత్సరం విద్యార్థి వి.నితిన్ బృందం ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను జగిత్యాల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.బి.నీరజ ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను, వారిలోని నాయకత్వ లక్షణాలను ఆమె కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డా.బి.నీరజ ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కె.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ వి.రత్నాకర్, ఇతర అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు. జాతీయ సమైక్యతను చాటిచెప్పే ఇటువంటి శిబిరాల్లో పాల్గొనడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

## శిశుమందిర్‌లో ఘనంగా చైత్ర పౌర్ణమి యజ్ఞం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** నగరంలోని సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో చైత్ర పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. పౌర్ణమి హిందూ సాంప్రదాయంలో చాలా పవిత్రమైనదని, పౌర్ణమి రోజున ఆధ్యాత్మిక సాధనలు, పూజలు చేయడం వల్ల గొప్ప ఫలితాలు ఉంటాయని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు. బల్మూరి కరుణాకర్‌రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్‌రావు, అప్పిడి వకుళదేవి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్‌రావు, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్‌రావు, తణుకు మహేష్‌లున్నారు.

# జిడికె 11వ ఇంక్లైన్‌లో కార్మికుల సమస్యలను పరిష్కరించాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో కార్మికుల కు చెందిన అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, ఇంకా కొన్ని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు లు వెల్లడించారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి జిడికె 11వ ఇంక్లైన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలు 2023 డిసెంబర్ 27 న జరుగగా సింగరేణి వ్యాప్తంగా, అర్జీ వన్ లో ఏఐటియుసి ని గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత గని లో గత పది సంవత్సరాలుగా కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి ఏరియా లెవల్ మరియు కార్పొరేట్ లెవెల్ లో పలు సార్లు జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో కార్మికుల డిమాండ్ లను యాజమాన్యం దృష్టికి తీసికెళ్ళి పరిష్కారం చేశామని, ఇంకా కొన్ని కార్మిక సమస్యలు పరిష్కారం దిశలో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా జిడికె 11వ ఇంక్లైన్‌లో పని చేస్తున్న కార్మికులకు విధులకు హాజరు కావడం కోసం ఓసిపి 5 వల్ల గతంలో టూ ఇంక్లైన్ నుంచి గని కి చేరుకోవడానికి చాలా దూరం తో పాటు, రోడ్డు ప్రమాదంలో చాలా మంది కార్మికులు మృతి చెందడం తో పాటు గాయాల పాలయ్యారని, ఇట్టి సమస్య పరిష్కారం కోసం ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడి ఓసిపి 5 చెక్ పోస్ట్ నుంచి 11వ ఇంక్లైన్ వరకు కేవలం కార్మికుల సౌకర్యార్థం పాత రోడ్డు పై విధులకు హాజరు కావడం కోసం అనుమతి ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా అట్టి రోడ్డు గుంతలు గా ఉందని దాన్ని సి.సి రోడ్డు గా మార్చాలని యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం కోసం కార్పొరేట్ కు నిధుల మంజూరు కోసం నోట్ పంపడం జరిగిందని వారు పేర్కొన్నారు. సి.సి రోడ్డు వచ్చే వరకు బురద కాకుండా కంకర చూర ను పోసేందుకు అర్జీ వన్ యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. అదేవిధంగా టైం రేటెడ్ పోస్టులను కార్మికుల కు ప్రమోషన్స్ ప్రతి సంవత్సరం ఆలస్యం చేయకుండా వెంటవెంటనే ఇప్పించడం జరిగిందని వారు పేర్కొన్నారు. జిడికె 11వ ఇంక్లైన్ లో గత పది సంవత్సరాలుగా రానటువంటి సపోర్టుమెన్ మొఖద్దం, టింబర్ మెన్ మొఖద్దం, ట్రామర్ మొఖద్దం, టిండాల్ సూపర్ వైజర్ మరియు ఎల్.హెచ్.డి ఆపరేటర్ ప్రమోషన్ లు ఇప్పించడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా గని లో కార్మికుల కు ఏదైనా ప్రమాదం జరుగుతే హాస్పిటల్ కి వెంటనే వెళ్ళేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా గని పై 24 గంటలు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదే విధంగా 11వ ఇంక్లైన్ చెక్ పోస్ట్ నుంచి గని వరకు బి.టి రోడ్డు వేయించడం తో పాటు గని పై లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. గని పై ఉన్న క్యాంటీన్ కు మరమ్మతులు చేయించడం జరిగిందని, వెండర్, కుక్ పోస్ట్ లను భర్తీ చేయడం జరిగిందని, క్యాంటీన్ లో టిఫిన్ ఇడ్లీ కి సాంబారు తో పాటు చట్నీ ఏర్పాటు చేయించడం జరిగిందని వారు తెలిపారు. గని పై ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ లను ఎప్పటి కప్పుడు ఫిల్టర్ లను మార్పించడంతో పాటు మెయింటనెన్స్ చేయుటకు యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారం చేయడం జరిగిందని వారు తెలిపారు. వైర్ లిఫ్ట్ తొందరగా ఏర్పాటు చేయాలని అర్జీ వన్ స్ట్రక్చర్ సమావేశాల్లో యూనియన్ అడిగిన మేరకు కర్వ్ స్టేషన్ లో మెటీరియల్ టెండర్ రాలేదని తెలుపగా ఈ విషయాన్ని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య గారి దృష్టికి తీసుకెళ్లి డైరెక్టర్ లెవల్ లో మాట్లాడి టెండర్ వేయించి కర్వ్ స్టేషన్ కు మెటీరియల్ ను తెప్పించడం జరిగిందని, దాని నిర్మాణం పనులు జరుగుతున్నాయని, ఈ వారం లో వైర్ లిఫ్ట్ ప్రారంభం కానుందని వారు పేర్కొన్నారు. గని పై ఉన్న డిన్నర్ షెడ్ కు కార్మికులు భోజనం చేసే సమయంలో కోతులు, కుక్కల బెడద నుంచి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు షెడ్ చుట్టూ ఇనుప జాలి ఏర్పాటు చేయించడం జరిగిందని, అదేవిధంగా వాటర్ ట్యాప్ లు ఏర్పాటు చేయాలని మైన్స్ కమిటీ లో అడుగగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. గని పై వేసవి దృష్ట్యా కార్మికులు ఉక్క పోత తో ఇబ్బందులు పడుతున్నారని ఇరవై ఫ్యాను లు ఈ వారం లో ఏర్పాటు చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని వారు పేర్కొన్నారు. గని పై మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం విశ్రాంతి గదులు, వాష్ రూములు ఏర్పాటు తో పాటు అండర్ గ్రౌండ్ లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులకు ఒక చోట టాయిలెట్ లు ఏర్పాటు చేయించడం తో పాటు పని స్థలాల వద్ద కూడా టాయిలెట్ లు ఏర్పాటు చేయాలని గని ఏజెంట్, మేనేజర్ లను కోరగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని అధికారులు హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. గని లో అండర్ గ్రౌండ్ లో పని చేస్తున్న ట్రేడ్స్ మెన్ లకు సీనియారిటీ ప్రాతిపదికన సర్ఫేస్ కు పంపాలని యాజమాన్యం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో మాట్లాడి వారిని ఓసిపి 5, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్, సివిల్ డిపార్ట్మెంట్, సి.ఎస్.పి తదితర డిపార్ట్మెంట్ లకు పంపించడం జరిగిందని వారు పేర్కొన్నారు. గని పై కార్మికుల వస్తువులను జాగ్రత్త పరచుకోవడం కోసం లాకర్లు ఏర్పాటు చేయాలని ఏరియా లెవల్ స్ట్రక్చర్ సమావేశంలో అడుగగా యాజమాన్యం కార్పొరేట్ కు నోటు పంపగా, డైరెక్టర్ ఫా స్థాయి మీటింగ్ లో కూడా సింగరేణి వ్యాప్తంగా లాకర్లు ఏర్పాటు చేయాలని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళగా యాజమాన్యం ఏర్పాటు కు అంగీకరించిందని, త్వరలోనే ఏర్పాటు కోసం కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గని పై ల్యాంపు రూం ముందు షెడ్ లో ర్యాక్స్ ఏర్పాటు కోసం సివిల్ డిపార్ట్మెంట్ వారు కొలతలు తీసుకోవడం జరిగిందని త్వరలోనే ర్యాక్ లు ఏర్పాటు చేస్తారని వారు పేర్కొన్నారు. గని పై బైక్ పార్కింగ్ షెడ్ ఏర్పాటు చేయించడం జరిగిందని వారు పేర్కొన్నారు. గని లో కార్మికుల సమస్యల పరిష్కారం లో మైన్స్, సేఫ్టీ కమిటీ సమావేశాల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఏఐటియుసి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గని పై ఏ కార్మికుడి కి సమస్య వచ్చిన వెంటనే యూనియన్ భేదాభిప్రాయాల తో సంబంధం లేకుండా మా యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ప్రత్యేక దృష్టి సారించి అధికారుల తో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి గని పిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశెల నరేష్, నాయకులు మండల కిరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించడం అభినందనీయం

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్

**ప్రజాపక్షం/ ఉట్నూర్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించి అండగా నిలవడం అభినందనీయమని ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో గల కళాశాలలో విద్యార్థులకు పరీక్ష ఫీజులకు సంబందించిన నగదును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న సంజీవ్, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న 14 మంది విద్యార్థుల తరపున రూ.7000 పరీక్ష ఫీజును స్వచ్ఛందంగా చెల్లించారు. ఈ ఉదారతను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందిస్తూ, తోటివారికి సాయపడే ఇలాంటి సేవా దృక్పథంతో అందరూ ముందుకు రావాలని సూచించారు. అధ్యాపకుడు సంజీవ్ చేసిన ఈ సాయం వల్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సిఎం సహాయనిధి

### మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్

**ప్రజాపక్షం/ముధోల్ :** నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ అన్నారు.బుధవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు .మొత్తంగా 20 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాకుండా ఇప్పుడున్న తమ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలను ఆదుకుంటోందని తెలిపారు.సీఎం సహాయ నిధి చెక్కులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సంబంధిత శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే,అష్టా గ్రామ సర్పంచ్ రావుల శ్రీనివాస్,ముధోల్ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అట్టల్ దేవిదాస్,వివిధ మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

**ప్రజాపక్షం/ముధోల్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు (గురువారం) గ్రామ పంచాయతీ అవరణలో జరిగే గారమ సభకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.గ్రామ సభలో ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక పథకాలపై చర్చించడం,సమస్యలను నివృత్తి చేసుకోవడం అదేవిధంగా గ్రామాభివృద్ధి కోరకు చేపట్టే పనుల ప్రాధాన్యతను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాల కోరకు ప్రణాళిక రూపొందించి ప్రభుత్వం ఆదేశాల మేరకు ముందుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామ సభలో స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు,నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొని సమస్యలను తెలిపి వాటి పరిష్కార మార్గానికి అందరి సహకారంతో ముందుకెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామని విన్నవించారు.

# నిర్మల్‌లో ముమ్మరంగా సిపిఐ ఇంటింటికి ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిర్మల్ పట్టణంలోని బంగాల్‌పేట్ వార్డులో ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శించి ప్రజలతో మమేకమయ్యారు.ఈ ప్రచారంలో భాగంగా సిపిఐ సిద్ధాంతాలను,పార్టీ చారిత్రక పోరాటాలను వివరిస్తూ,రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.ప్రజల మద్దతు సభ్యత్వ నమోదు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.విలాస్,జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడుతూ.సామాన్య ప్రజల పక్షాన సిపిఐ సాగించిన పోరాటాలను గుర్తు చేశారు.బుధవారం రోజు ఒక్క రోజే వార్డులో సుమారు 100 మందికి పైగా ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని గుర్తిస్తూ,పలువురి నుండి పార్టీ విరాళాలను సేకరించడంతో పాటు కొత్తగా పార్టీ సభ్యత్వాలను కూడ నమోదు చేశారు.ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం బంగాల్ పేట్ వార్డులో సాగిన ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలన్ని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటమే సిపిఐ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. వార్డుల్లోనూ ఈ ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు కామ్రేడ్ కోట్ల నారాయణ,డి.హెచ్.పి.ఎస్ జిల్లా ఇంచార్జ్ దుర్గే అనంత రావు,కోట్ల భూమన్న,పాత్రల గంగాధర్,రాజుల గంగాధర్,బిట్లింగు నవీన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రవెల్లి సాక్షిగా ఆదివాసీల పోరాట గర్జన

### అమరవీరుల ఆశయ సాధన కోసం రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



**ప్రజాపక్షం/అదిలాబాద్ :** అదివాసీల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా,జల్‌జంగిల్ నినాదంతో ఇంద్రవెల్లి మండల కేంద్రంలో మరోసారి ఉద్యమ జ్వాల రగిలింది.అమరవీరుల ఆశయ సాధన రగల్ జెండా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం సాక్షిగా రిలే నిరాహార దీక్షలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ పోరాటంలో మొదటి రోజున గిన్నెరా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదివాసీ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ దీక్షా శిబిరానికి ఆదివాసీ రాయి సెంటర్స్,తుడుం దెబ్బ,వివిధ ఆదివాసీ కుల సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి ప్రత్యక్షంగా భాగస్వాములయ్యాయి.అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ,ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఈ పోరాటం అనివార్యమని నాయకులు ఈ సందర్భంగా ప్రకటించారు.దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్,ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.రాజ్యాంగబద్ధత లేని లంబాడాలను తక్షణమే ఎస్టీ జాబితా నుండి తొలగించాలన్నది తమ ప్రధాన డిమాండ్ అని వారు స్పష్టం చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు రక్షణ కవచాలుగా ఉన్న 1/70 చట్టాన్ని,పెసా చట్టాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలను,అనుమతులు లేని లేఅవుట్లను వెంటనే తొలగించి ఆదివాసి భూములను కాపాడాలని హెచ్చరించారు.దశాబ్దాల కాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్న ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని,వారికి తగిన గౌరవం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పుర్క బాపు రావు,జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాది రావు,రగల్ జెండా చైర్మన్ మెస్రం నాగనాథ్ తమ గొంతుకను వినిపించారు.గిన్నెరా గ్రామ పంచాయతీ నుండి తరలివచ్చిన ఆదివాసీలు చూపుతున్న పోరాట పటిమను వారు అభినందించారు.గిన్నెరా సార్ మేడి మెస్రం దుర్గు,సీనియర్ నాయకులు ఆర్కకమ్ము,కనక తుకారాం,సోయం రాందాస్, ఇంద్రవెల్లి మండల అధ్యక్షుడు పుర్క చిత్రు తదితరులు పాల్గొని ఆదివాసీల ఐక్యతను చాటారు.జూన్నక్ భారత్,గేడం భారత్,కనక గణేష్‌లతో పాటు ఆయా ఆదివాసీ గ్రామాల పటేళ్లు,గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో మహిళలు ఈ దీక్షలో కూర్చున్నారు. ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని,అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కమిటీ ప్రతినిధులు హెచ్చరించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### బైంసాలో గ్రీవెన్స్ డేకి పోటెత్తిన ఫిర్యాదుదారులు

**ప్రజాపక్షం/బైంసా :** ప్రజల సమస్యలను నేరుగా విని,వాటికి తక్షణ పరిష్కారం చేపాలనే ఉద్దేశంతో నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.బుధవారం బైంసాలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ స్వయంగా పాల్గొని ప్రజల నుండ ఫిర్యాదులను స్వీకరించారు.తమ సమస్యలను ఎస్పీకి నేరుగా విన్నవించుకునే అవకాశం రావడంతో బైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు.దీంతో క్యాంపు కార్యలయం ప్రాంగణం అంతా ఫిర్యాదుదారులతో కిక్కిరిసిపోయింది.ఓర్పుతో సమస్యల విచారణ కార్యలయానికి వచ్చిన ప్రతి ఫిర్యాదుదారుడిని ఎస్పీ పలకరించి,వారి సమస్యలను ఎంతో ఓర్పుతో శ్రద్ధగా విన్నారు.భూ తగాదాలు,కుటుంబ కలహాలు,సివిల్ వివాదాలు,ఇతర వేధింపులకు గురవుతున్న బాధితులు తమ ఆవేదనను ఎస్పీ ముందు ఉంచారు.ప్రజల విన్నపాలను స్వీకరించిన అనంతరం,ఎస్పీ తక్షణమే సంబంధిత పోలీసు అధికారులతో పోన్లో మాట్లాడి,ఆయా ఫిర్యాదులపై తక్షణమే విచారణ జరిపి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్ అధికారులకు కఠిన ఆదేశాలు సమస్యల పరిష్కరంతో నిర్లక్ష్యం వహించవద్దని,బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.చట్టపరంగా సాధ్యమైనంత త్వరగా సమస్యలను కొలిక్కి తీసుకురావాలని,బాధితులకు భరోసా కల్పించాలని సూచించారు.నిర్మల్ పోలీస్..మీ పోలీస్ అనే నినాదానికి సార్థకత చేకూర్చేలా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆమె పేర్కొన్నారు.

## ప్రమాదకంగా మారిన కరెంటు తీగలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కాండ్లీ గ్రామంలోని విద్యుత్ తీగలు మనిషికి తాకేలా ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో కూడా అధికారులకు చెప్పడం జరిగిందని విద్యుత్ తీగలు గాలి వాన వస్తే కరెంటు స్తంభంతో సహా పడిపోయే ప్రమాదం ఉందని విద్యుత్ తీగలను అధికారులు సరిచేయాలని తెలిపారు.

## అకాల వర్షం రైతులకు తీరని నష్టం

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండలంలో సోమవారం అర్థరాత్రి ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షం కురిసింది మండలంలోని మొక్కజొన్న పంట నువ్వుల పంటలు జొన్న పంటలు నేలకు ఒరిగాయి అలగే మామిడి తోటలోని కాయలు పూర్తిగా నెల రాలాయి. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టి నష్టపరిహారం అందేలా చూడాలని తెలిపారు.

# సొంత నిధులతో శబరిమాత ఆశ్రమ నిర్మాణం

**ప్రజాపక్షం/తలమడుగు:** తన సొంత ఊరిపై ఉన్న మమకారంతో తలమడుగు మండలం రుయ్యాడి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అపురూపమైన ఆధ్యాత్మిక కార్యానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా, తన సొంత నిధులు రూ 15 లక్షలతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద శబరి మాత ఆశ్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గణేష్ రెడ్డి దంపతులు శబరిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశ్రమ ముఖద్వారాన్ని తెరిచారు. ఆశ్రమ నిర్మాణానికి వెన్నుముకగా నిలిచిన గణేష్ రెడ్డిని ఆశ్రమ సభ్యులు, గ్రామస్తులు కుటుంబ సమేతంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంలో మాజీ విజయ డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోక గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నో అడ్డంకులు ఎదురైనా తన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ఈ ఆశ్రమాన్ని పూర్తి చేశానని, శబరిమాత ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మహిళల నగర సంకీర్తనలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/తలమడుగు:** తలమడుగు మండలం కోసాయి గ్రామంలో హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కబడ్డీ క్రీడా పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ శైలజ రవి, గ్రామ పటేల్ దుర్వ దాదేరావు, మహాజన్ మెస్రం సుభాష్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఏటా హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా గ్రామంలో క్రీడా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడవి ప్రహ్లాద్, సిడం దూరంత్, కేశవరావు, టెకం రాము, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ‘బ్లాక్ డే’ నిరసన

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ రూరల్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లన రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ‘బ్లాక్ డే’ నిరసన నిర్వహించారు. ఎఐటీయుసీ, ఐఎన్‌టీయుసీ, సీఐటీయు, టీయుసీఐ, ఐఎఫ్‌టీయు సంఘాల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ... కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా వంద ఏళ్ల నాటి 44 కార్మిక చట్టాలను కుదించడం దుర్మార్గమన్నారు. సిర్ర దేవేందర్, మునిగేలా నర్సింగ్, జగన్ సింగ్, సురేందర్‌రెడ్డి, నేత రమేష్, గాజంగుల రాజు, మహేందర్, నేత పోచ్చన్న, దలిత్, సుభాష్, నర్సింగ్, మారుతీ, ఇమ్రాన్, నితిన్, రవీందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ ఆశ్రమ పాఠశాలో బాలికలకు హెచ్‌పీవీ టీకాల పంపిణీ

**ప్రజాపక్షం/ సిరికొండ:** ఇచ్చోడ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బుధవారం పది మంది బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకాలను పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 14 ఏళ్ల వయసు గల బాలికలందరికీ ఈ టీకా వేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ బ్రహ్మనందరెడ్డి, పీహెచ్‌ఎం రాజుబాయి, అన్నపూర్ణ, సుజాత, సుధారాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 12 ఏళ్ల నిరీక్షణకు తెర పాఠశాల నూతన భవనం ప్రారంభం

**ప్రజాపక్షం/ సిరికొండ:** ఇచ్చోడ మండలంలోని నర్సాపూర్ గ్రామస్తుల దశాబ్దాల కల నెరవేరింది. గత 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనం ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. మంగళవారం ఈ భవనాన్ని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ మాజీ అధ్యక్షుడు అరకొండ మధుకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సుదీర్ఘ కాలంగా అసంపూర్తిగా ఉన్న భవన పనులు పూర్తి కావడంతో విద్యార్థులకు మెరుగైన వసతులు సమకూరాయని హర్షం వ్యక్తం చేశారు. నూతన భవన ప్రారంభంతో విద్యార్థులకు సౌకర్యవంతమైన విద్యా వాతావరణం లభిస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఐడీఓసీలో డీఎల్టీసీ సమావేశం

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల: డిస్ట్రిక్ట్ లెవెల్ టెలికాం కమిటీ (డీఎల్టీసీ) సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ భారత్ నిధి( డీ బీ ఎన్), రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్, టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా, భారత్ నెట్ ఇన్ఫ్రా, కాల్ బీ ఫోర్ యూ డీజీ మొబైల్ అప్లికేషన్ తదితర అంశాలపై సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు.అభివృద్ధి పనులు చేపడుతున్న సందర్భంగా ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా టీ ఫైబర్, బీ ఎస్ ఎన్ ఎల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, టీ ఫైబర్, బీఎస్ ఎన్ఎల్ అధికారులు, మిషన్ భగీరథ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజులు (ఏప్రిల్ 1వ తేదీ నుండి 30 తేదీ వరకు) జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని,నిబంధనలకు విరుద్ధంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. కావున జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ప్రకటనలో సూచించారు.

### స్థిరాస్తి రిజిస్ట్రేషన్ క్రయవిక్రయాలపై అవగాహన

ప్రజాపక్షం/నిజామాబాద్ : డిచ్‌పల్లి టియుకి చెందిన లా డిపార్ట్‌మెంట్ బీఎస్ డాక్టర్ స్రవంతి సూచనల మేరకు లా ఆఫ్ ప్రాపర్టీ పాఠ్యాంశంలో భాగంగా బుధవారం జిల్లాలోని కవిత కాంప్లెక్స్‌లోని రిజిస్ట్రేషన్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టియు లా విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అవగాహన సదస్సులో మాట్లాడుతూ స్థిరాస్తి రిజిస్ట్రేషన్‌పై వాటి క్రయ విక్రయాలపై వివరిస్తూ విద్యార్థులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ అధికారులైన సబ్‌రిజిస్ట్రార్ రవికాంత్, సతీష్, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండల కేంద్రంలో ఎన్ఎస్ ప్రత్యేక శిబిరం 7వ రోజు సమావేశంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ సతీష్, ఎన్ఎస్ఎస్ పోగ్రాం కోఆర్డినేటర్ పడిగెల సుదర్శన్, సర్పంచ్ గడాల ప్రసాద్ సమక్షంలో శుభ్రత కార్యక్రమం నిర్వహించడమన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు, ప్లాస్టిక్ నిషేధం, పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ గడా ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్.సతీష్ సహకారంతో అలాగే పోగ్రాం ఆఫీసర్ పి.సుదర్శన్, ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు డాక్టర్ ఎస్.శంకర్, బి.శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుమలత సిబ్బంది, వాలంటీర్ల సమక్షంలో నిర్వహించబడింది.

# కార్మిక వ్యతిరేక 4 కోడ్లను రద్దు చేయాలి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్మల్ పట్టణంలో భారీ ఎత్తున్న ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ 2026 ఏప్రిల్ 1 నుండి దేశవ్యాప్తంగా నాలుగు కొత్త కార్మిక కోడ్లను ఏకపక్షంగా అమలు చేయాలని నిర్ణయించడాన్ని నిరసిస్తూ వివిధ కార్మిక సంఘాలు నల్ల జండాలతో ఆర్డీఓ కార్యాలయం ముందు బ్లాక్ డే నిర్వహించాయి.ఈసందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్.విలాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసచారి మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఈ బిల్లును పాస్ చేయడం కార్మిక లోకానికి గొడ్డలిపెట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కోడ్ల అమలును ఆపాలని కోరుతూ ఇప్పటికే దేశవ్యాప్తంగా 25 సార్లు సమ్మెలు జరిగాయని,జిల్లా,మండల కేంద్రాలలో నిరసనలు తెలియజేసి నప్పటికీ కేంద్రం తన మొండి వైఖరిని వీడటం లేదని వారు విమర్శించారు.పార్లమెంట్ ముందు మూడు రోజుల పాటు మహా పడవు నిరసన చేపట్టినప్పటికి కేంద్ర ప్రభుత్వం కార్మికల పక్షం వహించకుండా కేవలం విదేశీ కార్పొరేట్,వ్యాపార శక్తుల ప్రయోజనాల కోసమే పని చేస్తోందని టీయూసీఐ జిల్లా కార్యదర్శి రమ లక్ష్మణ్,జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ బక్కన్న ఆరోపించారు.ఈ నాలుగు కోత కోడ్లవల్ల కార్మికులు దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న సమ్మె చేసే హక్కును,యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును కోల్పోతున్నారని. వారు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా బోనస్ (గ్రాట్యుటీ వంటి కీలకమైన ప్రయోజనాలను ఈ చట్టాలు రద్దు చేస్తున్నాయని,పని గంటలను ఎనిమిది గంటల నుండి పన్నెండు గంటలకు పెంచి కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ హరిత ధ్వజమెత్తారు.పారిశ్రామిక వివాదాల చట్టం 1947 తో పాటు ఫ్యాక్టరీల చట్టం,ప్రమాద నష్టపరిహార చట్టాలను రద్దు చేయడం వల్ల దేశంలోని సుమారు 60 కోట్ల మంది కార్మికులు తమ సామాజిక భద్రతను కోల్పోతున్నారని నాయకులు పేర్కొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే ఈ ప్రజా వ్యతిరేక నిరణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పోలీస్ నిఘా...

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: మండలంలో రాజన్న సిరిసిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలను, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అలసత్వం ప్రదర్శించవద్దని, దర్యాప్తులో వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. నిఘా తీవ్రతరం చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టాలని మండల అధికారులను రాజన్న సిరిసిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశించారు. ఇసుక తవ్వకం, రవాణా అనుమతుల రికార్డుల నిర్వహణపై ఆరాతీశారు. అక్రమంగా ఇసుక డంప్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించాలన్నారు. ఆయన వెంట స్థానిక ఎస్సై రాహుల్ రెడ్డి ఉన్నారు.

## ఐకెపి స్టేట్ అవార్డు గ్రహీత మెండోరావాసి కావటం గర్వకారణం

ప్రజాపక్షం/భీమ్‌గల్ : తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, స్టేట్‌లో రాష్ట్ర ప్రథమ అవార్డు పొందిన కుంట గంగాధర్ మెండోరా వాసి కావటం మెండోరా గ్రామస్తులకు గర్వకారణమని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. ఇటీవల కుంట గంగాధర్‌కు స్టేట్‌లో రాష్ట్రస్థాయి ప్రథమ ఏపియంగా అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం మెండోరాలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి మాట్లాడారు. కమ్మర్‌పల్లి మండలంలో కుంట గంగాధర్ మహిళా సంఘాల అభివృద్ధికి విశేష సేవలందించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో తమతో కలిసి చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బుచ్చన్న, ప్రమీల, రవి, శేఖర్, రవీందర్, రాజేందర్, గంగాధర్, శేఖర్, సాయిలు, గంగాధర్, రాజేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్, నరేష్, రవి, భూమాయి, వినోద, మహిళలు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో రైతులకు రైతు శిక్షణ

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పథకంలో భాగంగా సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం రైతులకు జరిగింది. రైతులకు జీవామృతం, బీజామృతం తయారీ విధానాన్ని వివరించారు. చిమ్రాజ్‌పల్లి గ్రామ సర్పంచ్ లావణ్య మురళి, ఏఈఓలు విజయ్, అబ్దుల్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వరికోతలు

ప్రజాపక్షం / నందిపేట్ : నందిపేట్ మండలంలో యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి. కంఠం, తల్వేద గ్రామాలలో గత వారం రోజుల నుంచి కోస్తున్నారు. ఇంకా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. దీంతో రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పలు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని సహకార సంఘ అధికారులు అంటున్నారు. కోసిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరారు.

## అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలంటూ వినతి

ప్రజాపక్షం/బాల్కొండ : మండల కేంద్రంలోని గుట్టమీద హనుమాన్ ఆలయం ముందు స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారు. అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఈఓలకు వినతిపత్రం అందజేశామన్నారు. అనుమతులు లేకుండా స్థలంలో ఎటువంటి నిర్మాణం చేపట్టకుండా అడ్డుకోగలరని సర్పంచ్, కార్యదర్శికి వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో కాల రవి, సత్యనారాయణ, కొత్తింటి రాకేష్, ఆరేపల్లి రవీందర్, సుంకం శ్రీనివాస్, ఉట్నూర్ రాంకిషన్, తోపారం అశోక్, లింగం, తోట నాగేష్, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్‌కె.చిన్నారెడ్డి

ప్రజాపక్షం/ఆర్మూర్: మండలంలోని పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రాంసన్ మేనల్లుడు గణేష్ శ్రావణి అలియాస్ విహ్యల వివాహ వేడుకలు చేపూర్‌లోని ఎంఎస్ గార్డెన్‌లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ పెళ్లి వేడుకలకు ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె.చిన్నారెడ్డి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయన వెంట పల్లె సర్పంచ్ సంజీవ్ పార్డేమ్, మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, మాజీ ఎంపీటీసీలు జన్నెపల్లి గంగాధర్, ఎల్మ రంజిత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, కపిల్‌గౌడ్, గంజి మనోహర్, జారిగే శ్రీనివాస్, కొంపల్లి సుధాకర్, లింబాద్రిగౌడ్, ఎన్ఎస్‌రెడ్డి ఉపాధ్యాయుడు గోల్కొండ లింగయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ఐ

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : పిఎస్ పరిధిలో గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను బుధవారం ఎస్సై అనిల్‌రెడ్డి పరామర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి కష్టాలను తె లుసుకుని ధైర్యం చెప్పి మాట్లాడారు. బాధిత కుటుంబాల పక్షాన అండగా ఉంటామని హామీనిచ్చారు. రోడ్డు భద్రతపై అవగాహన ఎంతో ముఖ్యమని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి పరామర్శించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలం గడ్‌చంద గ్రామానికి చెందిన కుంటా భోజన్న ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ కుంటాల లక్ష్మి సాగర్ మాజీ ఎంపీపీ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని తెలిపారు. సర్పంచ్ శోభా శ్యామ్ రావు,మాజీ సర్పంచ్ పోసాని భూమన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి పాఠశాలలో అద్భుతంగా కోడింగ్ అండ్ రోబోటిక్స్ ఎక్స్‌పో

ప్రజాపక్షం/తానూర్ : నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా,వినూత్న ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని తానూర్ ఎస్సై షేక్ జుబేర్ ఆకాంక్షించారు.బుధవారం మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన హైస్కూల్ అవరణలో నిర్వహించిన కోడింగ్ అండ్ రోబోటిక్స్ ఎక్స్‌పో చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ ప్రదర్శను ఎస్సై షేక్ జుబేర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ రకాల రోబోటిక్ నమూనాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు.వాటి పనితీరు గురించి విద్యార్థులను ప్రశ్నలు ఆత్మవిశ్వాసంతో సమాధానాలు చెప్పడం అందరినీ మెప్పించింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులు కోడింగ్,రోబోటిక్స్ వంటి ఆధునాతన అంశాలపై పట్టు సాధించడం అభినందనీయమని కొనియాడారు.విద్యార్థుల మేధస్సుకు నిదర్శనంగా నిలిచిన ఈ ఎక్స్ పో పాఠశాల చరిత్రలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరవింద్ రెడ్డి,ప్రిన్సిపాల్ కిరణ్మయి,డైరెక్టర్ అవినాష్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లి దండ్రులు,విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పర్ష గట్టు గత కొద్దిరోజుల క్రితం ద్విచక్ర వాహనం పై నుండి పడి చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. కాగా మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆధ్వర్యంలో జమ చేసుకున్న 19900 , రూపాయలను ఇవ్వడం జరిగింది.కాగా స్నేహితుల ఆధ్వర్యంలో పోగు చేసిన 19900 రూపాయలను మృతుడి కూతుర్ల పేరిట పాలసీ చేయించారు.కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజేశ్వరి రాజయ్య,తనీరు రాజేశం,నడిగొట్టి సది,కొండ సది , మంతిని కుమార్,గొర్రె సమ్మయ్య , సమ్మయ్య, భాస్కర్ ,విశ్వరామ్,మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/ముత్తారం : మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సూదాటి రవీందర్ రావు డాక్టర్ అమరేందర్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వివిధ గ్రామాలకు చెందిన 600 మంది పైగా రోగులకు వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ స్వప్న,ఆర్థో పెడిక్ డాక్టర్ సాయి కుమార్,డెంటిస్ట్ డాక్టర్ నైనా హర్షిలి,ఐ స్పెషలిస్ట్ డాక్టర్ రఘు, వేణు,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నోవెల్, చైల్డ్ స్పెషలిస్ట్ డాక్టర్ శివాని తోపాటు వైద్య సిబ్బంది.సి హెచ్ ఓ లలిత,పి హెచ్ ఎన్ గ్రేస్ మని,సూపర్వైజర్ రమాదేవి,హెచ్ ఏ శ్రీనివాస్ ,ఎంఎల్ హెచ్ పి దీప్తి,లావణ్య,స్టాఫ్ నర్సులు రవళి,జాన్సీ,ఏఎన్ఎం లుదుర్గ,కళావతి, సునీత,రమాదేవి,స్రవంతి,శృతి, తదితరులు పాల్గొన్నారు.

## జి రాంజి పనులు ప్రారంభం

ప్రజాపక్షం/ ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేట గ్రామంలో బుధవారం జి రాంజి పనులు ప్రారంభించారు. ఉపాధిహామి పథకం 2026 నుండి 27 ఆర్థిక సంవత్సరంలో చేసే పనులను కార్మికులతో కలిసి మొదలుపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ బాపురెడ్డి, ఉప సర్పంచ్ ఉడుగుల యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, గ్రామ ప్రజలు, ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** మండలంలోని గోన్‌గొప్పుల గ్రామంలో సర్పంచ్ సేపూర్ చరణ్‌గౌడ్ బుధవారం లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులు అందజేసి మాట్లాడారు. ఆర్థికంగా, బలహీన వర్గాలకు ఆస్పత్రి చికిత్స ఖర్చుల కోసం సిఎంఆర్ఎప్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. ఇంకా అర్హులైన వారికి సాయమందించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సాయం వచ్చేలా చేసిన ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్, సిఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ఎడపల్లిః** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎడపల్లి బిజెపి మండల నాయకులు డిమాండ్ చేశారు. బుదవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాత్రి కి బిజెపి నాయకులు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. వరి కోతలు సాగుతున్నందున రైతులు ఇబ్బంది పడకుండా వెంటనే మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. అదేవిధంగా వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే రైతులకు పరిహారం అందించాలని వారు కోరారు. మండల ఉపాధ్యక్షులు బట్టు రాజు, నాయకులు గంగుల అనిల్, కంజరి అభినవ్, చైతన్, ద్యాకం సాయరెడ్డి, దేరాడి నగేష్, దేవర్ల శ్రీను, అనిరుధ్ గౌడ్, మార సాయి, నిశాంత్, కదం శేఖర్, పెరుగు రాజు, మల్లెపూల నర్సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుద్రూర్ ఆదర్శ పాఠశాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం

**ప్రజాపక్షం/బోధన్‌ః** రుద్రూర్ మండలంలోని అంబం గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తున్న దాసరి రఘుకు వృక్షశాస్త్ర విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో మంగళవారం జరిగిన వైవా వాయిస్ కార్యక్రమంలో ప్రొపెసర్ డాక్టర్ విద్య వర్ధిణి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ అరుణ్, హలీం ఖాన్(హెచ్ఓడి) తెలంగాణ యూనివర్సిటీ, సీనియర్ ప్రొపెసర్ డాక్టర్ అరుణ బిఓఎస్ ఛైర్ పర్సన్, డాక్టర్ సంపత్, డీన్ తెలంగాణ యూనివర్సిటి పాల్గొని డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవేంధర్ కులకర్ణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, కుటుంబ సభ్యులు దాసరి రఘు ను అభినందించారు.

## మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డులో మూడు నెలల కోటా రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. స్థానిక కౌన్సిలర్ నిచ్చకోల వంశీకృష్ణ లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. రేషన్ బియ్యం పంపిణీలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని, బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని డీలర్లను ఆదేశించారు. మూడు నెలల బియ్యం ఒకేసారి అందడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం మంత్రి అడ్లూరి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ఇటీవల కురిసిన అకాల వర్షాలు ,ఈదురు గాలులతోని మండలంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఎలాంటి ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దెబ్బతిన్న పంటలకు యుద్ధ ప్రాతిపాదికన అంచనాలు తయారు చేయాలని మంత్రి అడ్లూరి అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని బీమ్ రాజ్ పల్లి పరిధిలో గాలి వాన బీభత్సానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను బుధవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు.రైతులకు పంట నష్టం జరిగిందని రైతుల పంట పొలాల్లోకి స్వయంగా వెళ్లి నేలకొరిగిన మొక్కజొన్న తోటలను పరిశీలించి అనంతరం రైతులు నష్టపోయిన పంట నష్ట వివరాలను మంత్రి స్వయంగా రైతులు వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అకాల వర్షాలకు జగిత్యాల జిల్లాలో 6160 ఎకరాల్లో మామిడి పంట, 1029 ఎకరాల్లో వరి, 1520 ఎకరాల్లో మొక్కజొన్న, 581 ఎకరాల్లో నువ్వు పంటలు దెబ్బ తిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారని మంత్రి తెలిపారు.క్షేత్రస్థాయిలో మండల పరిధిలో ఉన్న అధికారులు ప్రతి గ్రామంలో నష్ట పరిహారాన్ని నివేదిక తయారు చేయాలన్నారు .అసెంబ్లీలో కూడా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు చెప్పమన్నారు .నష్టపోయిన రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందిస్తే పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు. పెట్టుబడులు పూర్తయి పంట చేతికి వచ్చే సమయంలో ఇలా నష్టపోవడం చాలా బాధాకరమని మంత్రి అన్నారు. అధికారులు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం వచ్చే విధంగా అంచనాలు రూపొందించి నివేదికను పంపించాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు.నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి , మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,తహసిల్దార్ అబ్దుల్ మజీద్ ,ఆర్ ఐ జీవన్ ,ఎంపీడీవో రవీందర్ రావు, వ్యవసాయ శాఖ అధికారిని కరుణ,ఉద్యాన శాఖ ,వ్యవసాయ శాఖ అధికారులు ,గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత గంగచారి,సర్పంచ్ లు కాసం రాజశేఖర్ ,దాసరి తిరుపతి గౌడ్ ,జెల్లా అఖిల అనిల్ ,మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అధికారులు ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత



**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అలీప్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు కింద స్వయం సహాయక సంఘాలు, స్టార్టప్ లను సూక్ష్మ , చిన్న, మధ్యతరహా పరిశ్రమలుగా మార్చి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు వ్యాపారాలు చేసుకునేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తున్నామన్నారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు అందిస్తున్నామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధిపై 15 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో కెకె ఒసిపి చారిత్రాత్మక రికార్డు



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి ఏరియా కెకె ఒసిపి ప్రాజెక్ట్ బొగ్గు రవాణాలో సరికొత్త రికార్డు సృష్టించింది. మార్చి 31న ఒక్కరోజే 10,909 టన్నుల బొగ్గును రవాణా చేసి ప్రాజెక్ట్ చరిత్రలోనే అత్యధిక డిస్పాచ్‌గా సరికొత్త మైలురాయిని అధిగమించింది. బుధవారం ప్రాజెక్ట్ కాంటీన్ వద్ద కార్మికులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల క్రమశిక్షణ, సమిష్టి కృషి వల్లే ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని కొనియాడారు. మందమర్రి ఏరియా ఉత్పత్తి పురోగతిలో కెకె ఒసిపి కీలక పాత్ర పోషిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని, అందులో భాగంగానే మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలను సాధించాలని కార్మికులను కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వెంకటవంశీధర్, సిఎంఓఎఐ ఏరియా అధ్యక్షుడు ఎస్ రమేష్, ఏఐటియుసి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ రాజేష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయకుంటే సమ్మె తప్పదు

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మెకు దిగుతామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి హెచ్చరించారు. బుధవారం శ్రీరాంపూర్ లోని ఆర్‌కె 7 గనిపై ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు, కార్మిక సంఘాలకు రక్షణ కవచాలుగా ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి, లేబర్ కోడ్లను అమలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కోడ్లను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సమస్యలపై ఒంటరి పోరాటాలు కాకుండా అన్ని సంఘాలు కలిసి జెఏసిగా ఏర్పడి పోరాడాలని, ఏఐటియుసి ఇందులో పెద్దన్న పాత్ర పోషించాలని సూచించారు. దేశవ్యాప్త పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, పిట్ సెక్రటరీ మెల్లం శ్రీధర్, సమ్మయ్య, శంకర్, రాకేష్, అభిలాష్, సదానందం, పుల్లారావు, ప్రతాప్, భగవాన్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి నీరు అందడమే లక్ష్యం

**ప్రజాపక్షం / రెబ్బన :** రెబ్బన మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తు పనులను బుధవారం చేపట్టారు. గ్రామ పంచాయతీ పరిధిలో పైప్ లైన్ ఉన్నప్పటికీ నీరు రాక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ పుప్పిరెడ్డి స్వప్న వెంకటరెడ్డి లీకేజీలు ఉన్న చోట నాలుగు కొత్త వాల్స్ బిగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందేలా ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గతంలో నీటి సరఫరాలో ఉన్న అడ్డంకులను తొలగించామని, ఇకపై నీటి సమస్య తలెత్తదని పేర్కొన్నారు. అవసరమైన చోట్ల బోర్ వెల్స్ కూడా వేయించామని, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వివరించారు. ఉప సర్పంచ్ గోలేటి చరణ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**ప్రజాపక్షం / కాసిపేట :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. కాసిపేట 2వ గనిపై కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గర్జించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. హైర్ అండ్ ఫైర్ విధానం ద్వారా ఉద్యోగ భద్రతను దెబ్బతీస్తూ, పని గంటలు పెంచడం, యూనియన్ హక్కులను కట్టడి చేయడం కార్మికులను బానిసలుగా మార్చే కుట్రలో భాగమేనని మండిపడ్డారు. ఈ చట్టాలను రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, టిబిజికెఎస్ పిట్ సెక్రటరీ కారుకూరి తిరుపతి, జేఏసీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**ప్రజాపక్షం / తిర్యాణి :** తిర్యానీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పంగిడి మాదారం సర్పంచ్ తుమరం గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండలంలోని 29 గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా తుమరం గోపాల్, వైస్ చైర్మన్‌గా వెడ్డమ్మ నరేష్‌ను ఎంపిక చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ మండల అభివృద్ధికి సర్పంచులందరూ ఐక్యంగా కృషి చేస్తామని, పంచాయతీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శ్రమిస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ సర్పంచుల హక్కుల కోసం పోరాడుతూ గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మడవి రాజేష్, జనరల్ సెక్రటరీ అత్రం రాధాబాయి, సలహాదారులు అత్రం శంకరమ్మ, ఎదుల సుమలత, పాయం రేణుక, ప్రచార కార్యదర్శులు కుడ్మెత హనుమంతు, రాయి సీడం వినోద్, సర్పంచులు ఆడ సోము, పార్వతి పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందితో వెట్టిచాకిరీ

**ప్రజాపక్షం / చెన్నూరు :** చెన్నూరు మండలంలోని ఓత్కులపల్లి గ్రామపంచాయతీ సిబ్బందితో సర్పంచ్ వెట్టిచాకిరీ చేయిస్తున్నారని గ్రామస్తులు బుధవారం ఆరోపించారు. గ్రామపంచాయతీ ట్రాక్టరును, ట్యాంకరును ఇష్టానుసారంగా వినియోగిస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్లకు నీరు పట్టేందుకు, పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేని సమయాల్లో సిబ్బందిని వినియోగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ట్రాక్టర్ ఇంధన భారాన్ని పంచాయతీపై రుద్దే అవకాశం ఉందని, ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు, స్థానిక యువత పాల్గొన్నారు.

## అంతర్జాతీయ విద్యా విధానంతోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాపక్షం / రెబ్బన :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాన్ని అందించడమే లక్ష్యమని రెబ్బన ఎస్‌వి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ డి. సంజీవ్ కుమార్ తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన హిపత్ కరికులమ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు. ద్వారా విద్యార్థులు గణితం, భాషా అంశాల వెనుక ఉన్న తర్కాన్ని స్వయంగా నేర్చుకుంటారని, ఒత్తిడి లేని విద్యతో పాటు చదువు వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.